Title : **MOTHER'S DAY**
Preached by Dr. W euGENE SCOTT, Ph.D., Stanford University
At the Los Angeles University Cathedral
Copyright © 2007, Pastor Melissa Scott - all rights reserved

శీర్షిక : - తల్లుల రోజు
ప్రసంగీకులు : - డా.డబ్ల్యూ యు జేన్ స్కాట్ పి.హెచ్ డి, స్టాన్‌ఫోర్డు యూనివర్శిటి
స్థలం : - లాస్ ఏంజల్స్ యూనివర్శిటి కెతిడ్రిల్
కాపిరైట్ (C) 2007, పాస్టరు మెలిస్సా స్కాట్ - సర్వహక్కులుమావి

# MOTHER'S DAY
## తల్లుల రోజు

ఈ ప్రసంగం నేను చర్చిలో ఇతర ప్రదేశాలలో ప్రతి సంవత్సరం బోధిస్తున్నాను. నేను సంవత్సరంలో చేయవలసిన కొన్ని ముఖ్యమైన ప్రసంగాలను చిన్న పుస్తకంగా ప్రింట్ చేశాను. ఈ రోజు ' మదర్స్‌డే' కాబట్టి ఈ ప్రసంగాన్ని చెప్పాలనుకొంటున్నాను. దీనికి "దేవుడు తాను అన్ని చోట్ల వుండలేనని తల్లులను సృష్టించాడు"? అని శీర్షిక పెట్టేను.

"దేవుడు తాను అన్ని చోట్ల వుండలేనని తల్లులను సృష్టించాడు" అనేది ఒక యూదా ప్రవోక్తి. నేను నా ప్రసంగం మీద పెట్టిన శీర్షిక ప్రక్కన కొశ్చన్‌మార్క్ పెట్టేను. ఎందుకంటే మనం అలోచిస్తే దేవుడు ఎక్కడయినా వుండగలడు అని మనకు తెలుసు. దేవుడు సర్వంతర్యామి అనే సిద్ధాంతానికి అర్థం అదే. నాచిన్న పుస్తకం తిరిగి ప్రింట్ చేసిన వారు కొశ్చన్‌మార్క్ తీసివేసి నా శీర్షిక ప్రక్కన ఆశ్చర్యార్థకం (!) పెట్టేరు. ఆశ్చర్యార్థకం బాగుందని అనుకొన్నాను. ఎందుకంటే తల్లులలో తన ఆత్మ ఉంచి పనిచేయుట ద్వార దేవుడు అన్ని చోట్ల వుండగలడు.

మీకు తల్లుల గురించి వ్రాసిన కొన్ని మాటలు గుర్తు చేయాలని అనుకొంటున్నాను.

"తీర్పు దినాన దేవదూత
క్షమిస్తుంది
అమ్మ నే ఎరగననే వాడిని".

----చార్లెస్ లేంబ్

"నేనేమై యున్నానో అది మా అమ్మచలవే"

----జాన్ క్విన్సీ ఏడమ్

"ఎన్నడు జరగనటువంటి యుద్ధం,
ఏంటో,ఎక్కడో చెబుతుంది,
ప్రపంచ పురుషుల తల్లులు పోరాడినది"

--- జాక్విన్ మిల్లర్

"అమ్మంటే అమ్మే
ఇంకా జీవించి వున్న పవిత్రత"

---కోల్ రిడ్జి

'తల్లులు తయారు చేసినట్లు పురుషులుంటారు'

--- ఎమర్సన్

"యుద్ధంలో పడిన సైనికునికి,
ఇస్తామొక తామ్ర పతకం,
కాని తల్లికి, ఇదో యుద్ధం,
ఏ ఘనత లేనిది,

ఆమెకు లేవు దేశపతకాలు,
నొసటి మీది నాగటి చాళ్ళే,
ఆమె పతకాలు''

---తెలియదు.

''పెరిగే సంవత్సరాలు తల్లికి తెస్తాయి బాధను,
కాని ఆమె తక్కువ ప్రేమించేటట్లు చేయలేవు''.

---వుడ్స్‌వర్త్

ఆమె ఒక ఆశిర్వాదం, దేవుడలా సృజించాడు,
పవిత్రమైన క్రియలు,
కురుస్తాయి ఆమె నుండి నిశబ్దంగా, మంచులాగ''

---లోవెల్

ఆమె వంగి చూస్తుండేది ఎపుడూ మా కోసం,
ఆలస్యం అయితే ఆందోళనతో,
శీతాకాలం కిటికీ ప్రక్కన,
వేసవిలో గేటు ప్రక్కన,
ఆమె ఆలోచనల నిండా మేమే-
ఆమె మరువలేదు!
అందుకే నేనను కొంటా, ఆమె ఎక్కడున్నా,
ఇంకా మా కోసం చూస్తుండొచ్చని,
ఆమె దగ్గరకు, ఇంటికి చేరేవరకు,
ఆలశ్యం అయితే ఆందోళనతో -
పరలోకపు కిటికీ నుండి చూస్తూ,
పరలోకపు ద్వారం మీదుగా వంగి''.

--- మార్గరెట్ విడ్డి మెన్.

నేను ఇంతకు ముందు చెప్పిన యూదులలో కోక్తి ''దేవుడు తను అన్ని చోట్ల వుండలేనని, తల్లులను సృష్టించాడు''. మనం ఒక అడుగు ముందుకు వేసి చూస్తే సమస్తము అయి వున్నా దేవుడు తల్లిగా కూడ వుండగలడు; అని అర్ధం అవుతుంది.

ఆదికాండము 17:1లో దేవుడు అబ్రహాముకు ప్రత్యక్షమై ''నేను సర్వశక్తిగల దేవుడను'' అని చెప్పేడు 'ఎల్ షద్దాయి - షాద్' అనే మాట నుండి వచ్చింది. షద్దాయి అనే మాటకు స్తన్యం అని అర్ధం. ఎల్ షద్దాయి అనగా తల్లి వంటి రొమ్ముగల దేవుడని అర్ధము. తన నిస్సహాయుడైన బిడ్డకు తల్లి స్తన్యమిస్తున్న దృశ్యం మనకు కనిపిస్తుంది. ఇది ఇచ్చువాని బలానికి, ఇవ్వగల శక్తికి గుర్తుగా వున్నది. ఎల్ షద్దాయిని అని చెప్పి దేవుడు తనను తల్లితో పోల్చుకొంటున్నాడు. ఈ థెల్ క్లెమెన్స్ తండ్రిగారు, డా. ప్రైస్‌గారు ఎల్ షద్దాయిని అనువదించి ఎల్ షద్దాయి అనగా చాలినంత దేవుడు లేక తగినంత దేవుడు అని అర్ధం చెప్పేరు. మీ అవసరం ఏమైన ఆయన మీకు చాలినంత దేవుడు.తల్లి తన బిడ్డకు ఎత్తుకొని ఎంతో జాగ్రత్తగా పాలు ఇస్తుంది. ఆ పాల ద్వార బిడ్డకు చాలినంత ఆహారం బలం సమకూరుతుంది. దేవుడు యెషయ 66:13లో '' ఒకని తల్లి వానిని ఆదరించినట్లు నేను మిమ్ములను ఆదరించెదనని'' మనకు డైరెక్ట్‌గా చెబుతున్నాడు.

ఈ రోజు నేను ప్రవచనాలలోని సత్యాల గురించిగాని, బైబిల్‌లో వున్నా నిఘూఢ ఆర్ధాల గురించి గాని చెప్పబోవటం లేదు. 'తల్లి ఆదరించినట్లుగా నేను ఆదరిస్తానని' చెప్పి తనను ఒక తల్లిగా దేవుడు మనకి చూపించుకొంటున్నాడు.

యేసు ప్రభువు 'పరలోక మందున్న మా తండ్రి' అని మనకు చెప్పినప్పుడు యెహోవా దేవుని మనకు తండ్రిగా చూపిస్తున్నాడు. పరలోకపు తండ్రి ప్రేమను, ఈ లోక తండ్రి ప్రేమతో పోల్చి చూపిస్తున్నాడు. ''మీరు భూలోక సంబంధమైన తండ్రి దగ్గరకు వెళ్ళి రొట్టెను అడిగిన, రాయిని ఇవ్వడుకదా. నీవు చేపని అడిగితే పామును ఇవ్వడుకదా. అలాగే మీ పరలోక మందున్న తండ్రి మీకు మంచి ఈవులను ఇవ్వటానికి ఇష్టపడతాడు. మీకు ఈ లోకపు తండ్రి ఇవ్వగలిగిన దానికంటె మీ పరలోకపు తండ్రి ఇంకా అధికముగా ఇవ్వగలడు, అని మనకు చెప్పేడు.

ఈ మదర్స్‌డే రోజున మన తల్లులు మనకిచ్చిన ప్రేమను ఆదరణను వారు మనకు ఏమేమి చేశారు. వారు మనకు ఏమైవున్నాడు అనే అనేక విషయాలను గుర్తు తెచ్చుకొంటున్నాము. దేవుని వాక్యంలో గల ఇహలోకపు తల్లిని, ఆమెను తన బిడ్డ మీదగల ప్రేమను చూడండి. ఈ లోకపు తల్లే ఇంతగా ప్రేమించ గలిగితే, మన పరలోకపు తల్లి మన మీద ఇంకా ఎంత ప్రేమ చూపగలదో ఆలోచించుకొనండి. ఇహలోకపు తల్లి ఇవ్వగలిగిన ప్రేమాదరణలకంటె 'ఎల్ షద్దాయి' మన పరలోకపు తల్లిగా మనకి ఎంతో అధికంగా ప్రేమాదరణలు ఇవ్వగలడు.

నేను ఇప్పుడు బైబిల్‌లో వున్న ముగ్గురు తల్లుల గురించి చెబుతాను.

యోకేబెదు - నిర్గమకాండము 6.వ అధ్యాయంలో మోషె తల్లి పేరు మనకి కనిపిస్తుంది. '' యోకేబెదు'' అనగా యెహోవ మహిమ గలవాడు అని అర్ధము. పరిశుద్ధగ్రంధంలో మొదటగా యెహోవా పేరుతో కలసి వున్నా పేరు

యోకేబెదు ఆ కాలపరిస్థితులలో ఆమె తన బిడ్డ మీద చూపిన ప్రేమను చూస్తే, మన పరలోకపు తండ్రి ఇంకా ఎంత ప్రేమ చూపించగలడోననిపిస్తుంది. మీ అందరికి ఆ కథ తెలుసు.

దేవుడు అబ్రహాముతో "అతని వంశస్తులు చెరపట్టబడి, బానిసలుగా చేయబడి, 400 సంవత్సరాల తర్వాత బానిసత్వము నుండి విముక్తి చెంది, వాగ్ధాన భూమిలో వారు ప్రవేశిస్తారు అని చెప్పేడు" ఫరోకి ఈ ప్రవచనాల గురించి తెలుసు, నాలుగు వందల సంవత్సరాలు పూర్తి అవబోతున్నవని గుర్తించాడు. బానిసలుగా వున్నా ఇశ్రాయేలీయుల మొగబిడ్డలను చంపివేస్తే వారిని విమొచించేవాడు పుట్టకుండా చేయవచ్చిన ఫరో తలంచాడు. పుట్టిన మొగబిడ్డలందరిని మొసళ్ళకు ఆహారంగ నైలునదిలో వేయించాడు.

యోకెబెదు గర్భవతి. ఆమె ఒక చిన్న మట్టి, రెల్లుతో నిర్మించబడిన ఇంటిలో నివసిస్తుంది. ఆమెకు నెలలు నిండే కొలది పుట్టే బిడ్డ, ఆడబిడ్డ, మొగ బిడ్డా అని ఎంతో భయపడి వుండవచ్చు. మొగ బిడ్డ అయితే నైలునదిలో వేయబడి చంపి వేయబడతాడని ఆమె ఎంతో భయపడి వుంటుంది. ఆమె భయపడి నట్లే పుట్టిన బిడ్డ మొగ బిడ్డ.

యోకెబెతు నిరాశ, నిస్సహాయులుగా వున్నవారికి ప్రతీకగా వున్నది. మీ శక్తి మించిన పరిస్థితులలో సమస్యలలో చిక్కుకొని, నిరాశ నిసృహలతో కొట్టుమిట్టాడుతూ ఈ పరిస్థితి మీ అంతానికి వచ్చిందని ఆందోళన పడుతున్న వారికి ప్రతినిధిగా వున్నది. యాకెబెదు బిడ్డ ఏడ్చిన ప్రతిసారి సైనికులు ఆశబ్దం విని వచ్చి బిడ్డను చంపేస్తారేమోనని భయపడి వుంటది. మూడునెలలు ఆ బిడ్డ ఉనికి తెలియకుండా ఎలా కాపాడగలిగిందో. చిన్న శబ్దం బయటకు వినబడకుండ ఎలా ప్రయత్నించిందో. ఆమె ఒక బానిస. ఆమెకు ఆదేశంలో ఎటువంటి హక్కులు లేవు.

ప్రసవం అయిన తర్వాత తల్లులు ఎదుర్కోనే కష్టపరిస్థితులు ఇక్కడ వున్నా తల్లులకు తెలుసు. ప్రతిరోజు, ప్రతిగంట, ప్రతిక్షణం సైనికులు వచ్చి బిడ్డను తీసుకొని వెళ్తారేమోననే భయం. చిన్నబిడ్డ నిస్సహాయుడు, ఏమి చేయలేడు.

ఆమె ఒక ఉపాయం కనిపెట్టింది. ఎలాగో నైలు నది ఒడ్డునుండి జిగట మట్టి, జమ్ము తీసుకొని వచ్చి ఒక బుట్ట తయారు చేసింది ఎలాగో రాజకుమారి స్నానం చేయడానికి ఎక్కడకు వెళ్తుందో తెలుసుకొన్నది. రాజకుమారి స్నానం చేసే ప్రదేశం బానిసలకు తెలియటం అంత సులభం కాదు. ఎలాగో తప్పించుకొని వచ్చి బిడ్డను జమ్ము, జిగట మన్నుతో చేసిన బుట్టలో పెట్టి రాజకుమారికి కన్పించేటట్లు పెడుతుంది. వానికి ఏమి జరుగుతుందో తెలుసుకొనుటకు తన కుమార్తె మిరియంని కూడ దగ్గరలో దాచిపెడుతుంది. 'ఏడ్చుచున్న పిల్ల వానిని రాజకుమారి చూసి వాని మీద కనికరపడి వీడు హెబ్రీయుల పిల్లల్లో ఒకడని' గుర్తించిన కూడ వానిన పెంచుకోటానికి ఇష్టపడుతుంది. అప్పుడు వాని అక్క మిరయం బయటకు వచ్చి ఫరో కుమూర్తెతో 'నీకొరకు ఈ పిల్లవానిని పెంచుటకు హెబ్రీస్త్రీలలో ఒక దాదిని పిలుచుకు వచ్చెదనా, అని అడుగుతుంది. మిగతా కథంతా మీకు తెలుసు. ఫరో ఇంటిలో మోషే రాజకుమారుడిలాగ పెంచబడ్డాడు

ఇక్కడ వున్నా తల్లులలో ఎంతో మంది నిరాశ, నిస్సహాయ పరిస్థితులలో వున్నారు. అటువంటి తల్లులు కొద్దిమందే ఇక్కడ వున్నారని ఆశిస్తున్నాను. T.V. చూసే వారిలో కూడ కొంత మంది వత్తిడికి గురి అవుతు వుండి వుండవచ్చు. ఈ, భూలోక సంబంధమైన తల్లి అంతులేని ఎడతెగని ప్రేమకు సాదృశ్యంగా వున్నది. ఆమె పరిస్థితులకు తలయొగ్గలేదు,

రాజీపడలేదు, ఏదిఏమైనా, ఏమి జరిగినా తన అమాయకపు బిడ్డను రక్షించుకొనే వరకు వూరకుండలేదు బానిస స్త్రీ అయినా తనకున్న కొద్దిపాటి వనరులతో బిడ్డను రక్షించుటానికి ఒక దారి కనుక్కొన్నది. నిస్సహాయుడైన బిడ్డను వదలక, తన నిత్యమైన ప్రేమతో బిడ్డను ఒక దారి కనుగొన్నది.

మన పరలోకపు తల్లి యోకెబెదు వలె మన తల్లి మామూలు తల్లికాదు, ఆమె 'సైన్యములకధిపతి యగు యెహోవ' ఆయన శక్తి అపరిమితం. సృష్టి మొత్తం ఆయన ఆధీనంలో వున్నది. యోకెబెదుని చూసుంటే, దేవుని హృదయంలో కూడ అటువంటి తల్లి ప్రేమ వున్నది, భూ లోక సంబంధమైన తల్లి తన నిస్సహాయుడైన బిడ్డను రక్షించే వరకు, ఏవిధంగా వదలక విడనాడక వున్నదో అంతకంటే అధికంగ మనలను విమేచించే వరకు మన పరలోకపు తండ్రి మనలను ఎడబాయడు అని మనకు అర్థం అవుతుంది; 1 కొరింథి 10:13లో "మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు" యెహోషువ 1:6 లో "నిన్ను విడువను నిన్ను ఎడబాయను నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము" అని మనం చూస్తున్నాము. మన దేవుడు మన పరలోకపు తల్లికి నిస్సహాయుల పట్ల వున్న ప్రేమను చూస్తున్నాము. మీరు నిస్సహాయులు అయితే కాని మన పరలోకపు తల్లి సర్వ శక్తి మంతురాలు ఆయన నిన్ను వదలడు, విడనాడడు. నీకు తప్పక సహాయము చేస్తాడు.

రెండవ తల్లి ఈ మెను వేరే దృక్పదంలో చూడండి. ఆమెను చాల ఉన్నతంగ పూజ్యనీయురాలిగా, దేవతగా చూస్తున్నారు. ఆమె, నిజమైన ఇహలోకపు తల్లి స్వభావం మరుగున పడిపోయింది. మేరి, 'మరియమ్మ' అనే పేరు అనేక మందికి వున్నది. 1957వ సంవత్సరంలో నేను రీసెర్చి చేసి అమెరికాలోని 3,720,000 మంది స్త్రీలకు మేరి అనే పేరు వున్నట్లు తెలుసుకొన్నాము. ఆ పేరుకు అంత ప్రాచుర్యం వున్నది. ప్రపంచంలో ఏమూలకు వెళ్ళిన మరియమ్మ ప్రవిత్రంగా ఎంచబడుతుంది, గౌరవింపబడుతున్నది.

నేను బొలీవియాలో ఒక మారుమూల గ్రామానికి వెళ్ళేను. అక్కడ రోడ్లు కూడ సరిగ్గా లేవు (మట్టి రోడ్డు) అటువంటి రోడ్డు మీద మేము ప్రయాణం చేస్తున్నప్పుడు మరియమ్మ విగ్రహం వూరేగిస్తు తెచ్చారు. ఆమె హృదయంలో బాణాలు గుచ్చబడి వున్నాయి. కేథలిక్కులు ఆమెకు దైవత్వం ఆపాదించారు. ఆమె తల్లిగ మన పక్షాన ఏసు ప్రభువుకు విజ్ఞప్తి చేస్తుందని చెబుతారు. మరియమ్మ తల్లిగ మన కొరకు విజ్ఞాపన చేయనవసరం లేదు ప్రభువునకే తల్లి హృదయం వుందని వారు మర్చిపోతున్నారు.

నేను మరియమ్మను దైవత్వంగల తల్లిగా కాకుండ, ఒక మానవ మాత్రురాలిగా, ఒక మామూలు తల్లిగా చూడాలనుకొంటున్నాను. క్రొత్త నిబంధనలో చూపించిన తల్లిగా చూడాలనుకొంటున్నాను. ఆమె తన కుమారుని సరిగ్గా అర్థం చేసుకోలేదు, ఆయన గురించి ప్రవచింపబడినా ఆమె కళ్ళకు ఆయన మానవ మాత్రుడే. ఒక ఇహలోకపు తల్లిగా ఆమె ఏవిధంగా ఫీల్ అయిందో తిరస్కరింపబడి తన కుమారుని సరిగ్గా అర్థం చేసుకోలేక తాను ముందునుండి భయపడినట్లు కుమారుడు ఆపదలో చిక్కుకోటం, సిలువ మీద రక్తం కారుస్తూ చనిపోవటం చూస్తుంటే ఆ తల్లి (మనసు) ఎలా వున్నదో. యొహాను 19:25 లో 'ఆయన తల్లి యేసు సిలువ వద్ద నిలువబడెను' అని వ్రాయబడి వున్నది ఆమె తిరస్కరించబడిన వానిని ప్రేమించే తల్లికి గుర్తుగా వున్నది. ఆమె దృష్టిలో ఆయన అందరితో తృణీకరించబడినవాడు. యెషయ 53:3 'అతడు తృణీకరించబడిన వాడును ఆయెను'.

ఆయనను కొడుతు, తిడుతు, ఆయన మీద ఉమ్మివేస్తు , ఆయనతో సిలువ మోయిస్తూ వీధులలో నడిపిస్తుంటే ఆమె గమనిస్తూ వున్నది. తన చేతులలో ఎత్తుకొని లాలించిన బిడ్డని ఆపరిస్థితిలో ఆతల్లి నిలబడి చూస్తు వున్నది. ఆయన అంతకు ముందు ఎంత బోధించినప్పటికి ఆయన నిజంగా ఆమె కుమారుడు కాదని, మనుష్యావతారంలో జన్మించిన దేవుని కుమారుడని, ఆయనకు జన్మనిచ్చుట ద్వారా ఆమె స్త్రీలందరిలో ధన్యురాలయిందని అర్ధం చేసుకోలేక పోయింది. ఆమెకు ఏసు ఆమె కన్న బిడ్డ. ఏసుప్రభుకు 12 సం॥ ల వయసుప్పుడు యెరూషలేము దేవాలయములో బోధకుల మధ్య ఉన్నప్పుడు, ఆయన తల్లి దండ్రులు వారి వెంట ఆయన లేకుండుట, గమనించి ఆయనను వెతుక్కొంటు యెరూషలేము దేవాలయము దగ్గరకు వఎస్తారు. అప్పుడు ఆయన తల్లి 'నీతండ్రియు నేను ను దుఃఖపడుచు నిన్ను వెదకు చుంటిమి అని చెప్పగా ఆయన. మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నాతండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను' అయితే ఆ మాటలలోని అర్ధం ఆమె గ్రహింపలేదు. తన కుమారుడు ఎందుకు ఈ విధంగా అన్నాడని బాధపడివుండ వచ్చును.

ఈ పుస్తకం వ్రాయకముందు నజరేతులోగల తాబోరు పర్వతం మీద కూర్చొని, అక్కడ వున్నా కొండని, నజరేతు నగరంలో వెలిగే లైట్లని ఒక గంటసేపు చూస్తు కూర్చొన్నాను. ఏసు ప్రభువు బోధించుటకు మొదలు పెట్టిన తర్వాత అక్కడ జరిగిన సంఘటనలు అన్ని గుర్తు తెచ్చుకొన్నాను. ఆయన కుటుంబం ఆపట్టణం ప్రజలలో యేసు మీద పెరుగుతున్న ద్వేషం ముఖ్యంగా, ఆయన తనను గురించి చెప్పుకొన్నప్పుడు, వారు 'వీడు వడ్రంగి వాని కుమారుడు కదా' అని హేళన చేయటం గమనించింది. ఆయన చెప్పే మాటలు చెప్పకుండా చేయటానికి, తద్వారా ఆయనకు విరోధంగా వున్నా గుంపు ఆయనకు హాని చేయకుండా ఆపటానికి వారు ప్రయత్నించారు. వారు వచ్చి, "మీ అమ్మ, మీ తమ్ముళ్ళు మిమ్మల్ని చూడటానికి వచ్చారని" యేసు ప్రభువుతో చెప్పగా ఆయన " నా తల్లి ఎవరు? తమ్ముడు ఎవరు? నన్ను పంపిన నా తండ్రి చిత్త ప్రకారము జరిగించు వీరే నా కుటుంబము" అనని చెప్పినప్పుడు ఆయన తల్లి బాధపడి వుండివుంటుంది.

ఆమెకు ఇంకా అర్ధం కాలేదు. అయినా రక్తం చిందిస్తూ, అందరితో తృణీకరింపబడి చనిపోయె తన కుమారుని ప్రక్కన ఆమె నిలబడింది. ఆమె మూర్చపోలేదు, పడిపోలేదు, పారిపోలేదు. ఆయన ప్రాణం పోయేటప్పుడు తన కుమారుని సిలువ ప్రక్కన నిలువబడింది.. తృణీకరించబడిన వాని మీద ప్రేమను ఆమె చూపిస్తుంది.

ఈ భూమి మీద తప్పుడు కారణాలతో తిరస్కరింపబడిన వ్యక్తిగా నజరేయుడైన యేసుని తప్ప మరెవ్వరిని చూడం. ఆతల్లి పరిమితమైన జ్ఞానంలో, తన బిడ్డ, ఇద్దరు దొంగల మధ్య సిలువ వేయబడ్డాడు. అందరు ఆయనను ద్వేషిస్తు, తృణీకరిస్తున్నారు. కాని ఆమె తన కుమారుని తృణీకరించలేదు. ఆమె ప్రేమ సడలలేదు. ఆమె అనుభవించిన మానసిక బాధ ఏసుప్రభువు, ఆయనను పంపిన పరలోకపు తండ్రి తర్వాత అంత బాధ ఆ తల్లిపడి వుంటుంది. ఆ ప్రపంచం మొత్తం ఆయనను తృణీకరించినా ఆమె ఆయనను తృణీకరించలేదు.

మీరు, చర్చిలో వున్నవారైన, టి.వి రేడియో చూస్తున్నవారైన, మీరు తిరస్కరింపబడిన వారయినట్లయితే, మన పరలోకపు తల్లి మన పక్షాన నిలబడుతుంది, మనల్ని తిరస్కరింపదు. మన పరలోకపుతల్లి మనల్ని ఆదరించి ప్రేమిస్తుంది. తృణీకరించబడినవానిని ప్రేమిస్తుంది.

మూడవ తల్లి గురించి 2వ సమూయేలు 21 వ అధ్యాయం చూద్దాము. ఆమె పేరు రిస్పా ఆమె సౌలుకు భార్యకాదు. సౌలు ఉపపత్ని, సౌలుకు ఆమె ద్వార ఇద్దరు కుమారులు జన్మించారు. బెన్యామీయుడైన సౌలును సమూయేలు ఇశ్రాయేలీయులకు మొదటి రాజుగా అభిషేకించారు. రాజుగా అయిన క్రొత్తలో సౌలుకి దేవుడు క్రొత్త హృదయం అనుగ్రహించినందున సౌలు ఎంతో గొప్పరాజుగా వున్నాడు. అధికారం పెరిగేకొలది సౌలు స్వభావం పూర్తిగా మారిపోయింది. చివరకు గిల్బోన పర్వతం మీద ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి వచ్చింది. సౌలు మృతదేహాన్ని ఫిలిష్తీయులు బేత్షాను పట్టణపు గోడలకు వ్రేలాడదీశారు.

సౌలు చేసిన ఇంకొక తెలివితక్కువ పని ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశములో ప్రవేసించినప్పుడు యెహోషువ గిబియోనీయులతో, ఇశ్రాయేలీయులు వారిని ఎప్పుడు కత్తితో హతము చేయరని ప్రమాణపూర్వకంగా వాగ్దానం చేశాడు. ఆ ప్రమాణాన్ని సౌలు ఉల్లంఘించాడు. తన అహంకారంతో గిబియోనీయులను కత్తితో హతం చేసి వారిని నాశనం చేశాడు.

సౌలు ఆత్మహత్య చేసుకొన్నా తర్వాత దావీదు రాజుగా అభిషేకింపబడినాడు. సౌలు చేసిన దానికి ప్రతిఫలంగా, ఇశ్రాయేలీయులను శిక్షించుటకు దేవుడు వరుసగా విడవకుండా మూడు సంవత్సరాలు ఆదేశములో కరువు వచ్చునట్లు చేశాడు. దావీదు కరువు విషయమై ఏడ్చి దేవుని దగ్గర విజ్ఞాపన చేసినప్పుడు, సౌలు ప్రమాణం వుల్లంఘించి నందున కరువు వచ్చిందని యెహోవా తెలియజేస్తాడు. అప్పుడు దావీదు నశించి పోగా మిగిలిన గిబియోనీయులను పిలిపించి సౌలు చేసిన తప్పుకి దోషనివృత్తికై తానెటువంటి ప్రాయశ్చిత్తం చేసుకొవాలని వారిని అడుగుతాడు.

అది ఒక క్రూరమైన రోజు. వారు సౌలు ఏడుగురు కుమారులను వారికి అప్ప గించమని కోరతారు. ఆ ఏడుగురిలో సౌలు ఉపపత్ని రిస్పా ఇద్దరు కుమారులు కూడ వున్నారు. సౌలు ఏడుగురు కుమారులను గిబియా కొండ మీద వురి తీసెదమని దావీదును వారు అడుగుతారు. దావీదు ఆ ఏడుగురు కుమారులను గిబియోనీయులకు ఇవ్వగా గిబియోనీయులు వారిని గిబియా కొండమీద వురితీసి చంపివేశారు. బైబిల్ ప్రకారం 'యవల కోత ఆరంభమందు వారు మరణమయిరి' అంటే యవల (బార్లీ) కోత ఏప్రిల్ నెలలో జరుగుతుంది. ఏప్రిల్ నుండి అక్టోబరులో వర్షాలు కురిసే వరకు ఆ ఏడుగురు కుమారులు ఆ కొంగమీద వ్రేలాడుతువున్నారు. గిబియోనీయులు వారి కళేబరాలు ఎప్పుడు అక్కడే వ్రేలాడుతుండాలని అనుకొన్నారు.

నేను ఇప్పుడు ఆ దృశ్యం కళ్ళకు కట్టినట్లు చూపిస్తాను. ( చెబుతాను). ఆ తల్లి రిస్పా ఆ ఏడుగురు సౌలు కుమారులు ఏకొండమీద వ్రేలాడుతున్నారో తెలుసుకొని, ఏప్రిల్ మాసంలో గోనె పట్టా ఒకటి తీసుకొని కొండమీదకు వెళ్ళింది ఆగోనె పట్టా మీద కూర్చుందామని అనుకొన్నదో, అంగలార్చటానికి తీసుకొని వెళ్ళిందో లేక చిన్న గుడారం వేసు కొందామని అను కొన్నదో రాత్రింబగళ్ళు యవల కోతకాలం నుండి అక్టోబరు నెలలో వర్షాలు వచ్చే వరకు ఆమె ఆ కొండ మీద వున్నది. 'పగలు ఆకాశ పక్షులు వాటి మీద వాలకుండను, రాత్రుళ్ళు అడవి మృగములు దగ్గరకు రాకుండను వాటిని కాయు చుండెను''. ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు ఏడు నెలలు రాత్రింబగళ్ళు ఆమె ఆకొండ మీదేవున్నది. పగలు పక్షులలో, రాత్రిళ్ళు జంతువులతో పోరాడుతు వున్నది.

మీకు అసహ్యం అనిపించినా మీ మనసులో ఈ దృశ్యం వూహించుకొనండి, శరీరం మాంసం ఎముకలు మీద నుండి వ్రేలాడి పోతువున్నది. సూర్య కాంతికి నల్లగా మాడిపోతున్నది. రోజులు గడిచే కొలది, నెలలు గడిచే కొద్దీ భయంకరమైన దుర్గంధం ఆ శరీరాలనుండి మాంసం సాగి పోయి అంగుళం, అంగుళం క్రింద పడుతూ, ఎముకలు బయటపడి, ఏ శరీరం ఎవరిదో చెప్పలేని దుర్భర భయంకర పరిస్థితి. నేను మాటలతో ఆ భయకరమైన పరిస్థితిని మీకు చూపించటానికి ప్రయత్నిస్తున్నాను. మొదట ఆమె కొండ మీదకు వెళ్ళినప్పుడు చెట్టు మీద వ్రేలాడుతు ఆమె కుమారులు శరీరాలు కన్పించినను ఆమె పక్షులతో, జంతువులతో పోరాడుతు వాటిని కాపాడుకొన్నది. కాలం గడిచే కొలది అవి కుళ్ళి ఆకారం కోల్పోయి అసహ్యకరంగా మారిపోయినవి. కుళ్ళి, వాసనకొడ్తు, అసహ్యంగా మారిన శరీరాలు రిస్పా మీద ఎటువంటి ప్రభావం చూపలేదు. ఆమె పగలు, మధ్యానం రాత్రి పక్షులతో, జంతువులతో పోరాడుతు గడిపింది. ఒంటరిగా కొండ మీద తనకి ప్రాణభయం వుంటుందని కూడ ఆమె భయపడలేదు.

చివరకు దావీదుకు ఈ వార్త తెలుస్తుంది. అతను ఎంతో బాధపడి కుళ్ళి పోగ మిగిలిన శరీర భాగాన్ని తెప్పించి, యోనాతాను, సౌలు ఎముకలతో పాటు ఏడుగురు కుమారుల ఎముకలను కూడ గౌరవంగా పాతి పెట్టిస్తాడు. రిస్పాను గౌరవంగా పాతి పెట్టిస్తాడు. రిస్పాను గౌరవంగా ఆ కొండ మీద నుండి తీసుకొనివస్తారు.

యోకెబెదు దేవుని వదలని, ఎడ బాయని, ఆశ కోల్పోని, నిస్సహాయులనురక్షించేవరకు వదలని ప్రేమను చూపిస్తుంది. మరియమ్మ తన బిడ్డను అందరు తృణీకరించినా తన బిడ్డ ప్రక్కన నిలబడ్డా తల్లికి గుర్తుగా వున్నది. రిస్పా నమ్మశక్యంగాని ప్రేమకు, సహనానికి, భరించే శక్తికి గుర్తుగా వున్నది. తన కుమారులు కుళ్ళి అసహ్యకరంగా వున్నా, వారి మీద ఆమెకు ప్రేమపోలేదు. ఈ లోక సంబంధమైన తల్లులు ఇంత ప్రేమ చూపగలిగితే మన పరలోకపు తల్లి ఎంత ప్రేమ చూపించగలడు. మీ పరిస్థితులలో, నిస్సహాయ స్థితిలో, తిరస్కారాలలో దేవా నీ కు స్తోత్రం " తల్లి ఆదరించినట్లు ఆదరిస్తాను" అని అన్నావు అని అనుకొంటున్నారా? మీ పరిస్థితులు ఎటువంటివి అయినా ఈ చర్చి దేవుని ప్రేమను గురించి బోధిస్తుంది.

ఆయన దేవుడు నిత్యుడైన దేవుడు. ఆయన మారడు.ఆయన ఎల్ షద్దాయి ఆదరించే తల్లి. ఆయన మీ దేవుడు. మిమ్మల్ని విడువడు, ఎడబాయడు మీరు క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు "ఒక తల్లి ఆదరించినట్లు, నిన్ను ఆదరించెదను" అన్న మాట గుర్తు తెచ్చుకొనండి.

కాపీరైట్ © 2007, పాస్టరు మెలిస్సా స్కాట్ - సర్వహక్కులు మావి